




TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 99 | బుధవారం 05. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## సుప్రీంకోర్టులో మరో నాలుగు జడ్జిలకు గ్రీన్‌సిగ్నల్

- న్యాయమూర్తుల సంఖ్య 34 నుంచి 38కు పెంపు
- విపక్షాల ఆందోళనల మధ్య చర్చ లేకుండానే లోక్‌సభ ఆమోదం
- పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారమే లక్ష్యమన్న కేంద్రం



2

## ప్రజా పోరాటాలతోనే ఈ20 నుంచి విముక్తి



- ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్
- శ ప్రజలకు విముక్తి కలగాలంటే వందల మంది సరిపోరు
- పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.
- ఈ నేపథ్యంలో ఈ20 ఇంధన విధానానికి వ్యతిరేకంగా సేకరణ
- "గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఆప్ ఎమ్మెల్యేలు ఉన్నారు.
- అక్కడ కూడా ఈ 20 విధానాన్ని వ్యతిరేకిస్తాం

## సహజీవనం కూడా చట్టబద్ధమే!

- భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే చట్టప్రకారం శిక్ష
- సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పు

4

సహజీవనం అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. సహజీవనంలో భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్ 498-ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని స్పష్టం చేసింది.




## యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా
- రాష్ట్ర రాజ్‌భవన్‌లో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశం
- విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, జాతీయ చైతన్యం, సేవాభావం పెంపొందించాలి
- విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి
- ఆగస్టు 7, 8 తేదీలలో 'విజన్ ఇండియా--2047' జాతీయ సదస్సును కన్హాశాంతివనం



మహబూబ్‌నగర్: తెలంగాణ వాణి)

యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రాజ్‌భవన్‌లో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గవర్నర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, జాతీయ చైతన్యం, సేవాభావం పెంపొందించే కార్యక్రమాలను విశ్వవిద్యాలయాలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

## సింగరేణికి బీఆర్ఎస్ హయాంలో రూ.54వేల కోట్ల బకాయిలు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్
- కేసీఆర్ కుటుంబం వల్ల ఆ సంస్థకు ఎంతో నష్టం జరిగింది
- బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి రూ.54వేల కోట్ల బకాయిలు పెట్టింది
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేస్తాం
- ప్రధాని మోదీని విమర్శిస్తూ సోషల్ మీడియాలో కొందరు అభ్యంతరకర వీడియోలు పోస్ట్
- ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేలా రెచ్చగొట్టే వీడియోలు
- హైదరాబాద్‌లో భాజపా కార్యకర్త సాయికిరణ్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులను ప్రభుత్వం బెదిరిస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు.



## 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

- ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం
- నగరంలో పలు చోట్ల తనిఖీలు
- చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు
- సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, కలీ మసాలాల్లో వినియోగం
- కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తాం
- హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్.



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు.

## జూన్ 2న హరీశ్‌రావు తిరుచ్చి ఎందుకు వెళ్లారు?

- క్షుద్రపూజలు చేయడం బీఆర్ఎస్‌కు అలవాటే..
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- "ఈ ఏడాది జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గలోని ఆలయాలకు హరీశ్‌రావు వెళ్లారు.
- దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి.
- ఆయా తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలి.
- హరీశ్‌రావు దీనిపై స్పష్టత ఇవ్వాలి.
- ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు.
- ఎంతో మంది త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చింది.
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు.



## పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై అసంతృప్తి

- ఇందిరాపార్క్ వద్ద నిరుద్యోగుల మెరుపు ధర్నా
- 19వేల ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్



## ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక మార్పు..

- సెప్టెంబర్ 1 నుంచి వాటికి నో బిల్స్
- సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- టీ-ఫైబర్ పురోగతిపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం
- సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ ఇంటర్నెట్ సేవల బిల్లులను ప్రాసెస్ చేయవద్దు
- ఎలాంటి చెల్లింపులు జరపవద్దని మంత్రి స్పష్టం
- తెలంగాణ స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ నెల రోజుల్లోగా టీ-ఫైబర్ నెట్‌వర్క్‌లోకి..
- తెలంగాణలోని ప్రతి ఇంటికీ డిజిటల్ కనెక్టివిటీ అందించడమే ప్రభుత్వ లక్ష్యం






## బీజేపీ కంచుకోటలో పీకే జెండా

- బంకీపూర్ ఉపఎన్నికలో సంచలన విజయం
- 30 ఏళ్ల కమలం కోట బద్దలు.. బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు
- బిహార్, మధ్యప్రదేశ్‌లో బీజేపీకి ఎదురుదెబ్బ.. గుజరాత్‌లో పరువు నిలుపుకున్న కమలం



## విద్యార్థుల బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం

- పెండింగ్ నిధులను విడుదల చేయాలి
- సమస్య పరిష్కారం వరకు పోరాటం కొనసాగిస్తాం: ఆర్. కృష్ణయ్య

3

## హైదరాబాద్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది

- 'ఆజాద్ ఇంజనీరింగ్, 'డీఆర్ డీవో సంయుక్తంగా సాధించిన చరిత్రాత్మక విజయం
- భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- 350 కేజీల మొట్టమొదటి స్వదేశీ థ్రస్ట్-క్లాస్ ఎక్స్‌పెండబుల్ టర్బోజెట్ ఇంజిన్‌ను
- విజయవంతంగా తయారు చేయడం పట్ల సంతోషం
- హైదరాబాద్‌తో పాటు భారత్‌కి ఇది ఒక గర్వించదగిన మైలురాయి
- భారతదేశపు స్వదేశీ ప్రొపల్షన్ సామర్థ్యాల్ని, రక్షణ రంగంలో స్వావలంబనను ఇది గణనీయంగా బలోపేతం
- హైదరాబాద్ ఎయిరోస్పేస్, ప్రిసిషన్ ఇంజనీరింగ్ రంగాలు సాధించిన పురోగతి



## సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న ఎర్త్ ఫౌండేషన్



**హసన్‌పర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
సిద్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎర్త్ ఫౌండేషన్ దత్తత తీసుకుంది. విద్యార్థులకు కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లిష్, క్రీడా సదుపాయాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు అందించనున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న ఫౌండేషన్‌ను సర్పంచ్ హరీష్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఎర్త్ ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ రాజు, శ్యామ్ డాన్స్ మాస్టర్ కుమార్, పీఈటీ ప్రసాద్, వాలంటీర్ రజిత తదితరులు పాల్గొన్నారు

## బకాయిలు చెల్లించాలి.. లేకుంటే ప్రభుత్వానికి విశ్రాంతి ఇస్తాం: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు



**వనపర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని జిల్లా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బస్ భవన్ ముట్టడిని అడ్డుకుని వృద్ధ ఉద్యోగులను అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. 2017 నుంచి రావాల్సిన ఆర్‌బీఎస్, గ్రాట్యుటీ, పెన్షన్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తమ సమస్యల పరిష్కారానికి చేసిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, సత్యన్నా, ప్రేమ్ నాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, అంజయ్య, ఉపేందర్,ప్రకాష్, సత్యనారాయణ గౌడ్,హుసేన్ అలీ, స్వామి, రాఘవరెడ్డి, బి.వి.రావ్, గాంధీ, కురుమయ్య, రామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**టేకులపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం ఏ కాలనీ తండాలో విషాదం చోటుచేసుకుంది. రైతు ధారావత్ తులస్యా (52) ఇంట్లో ఫ్యాన్ మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. 108 సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రైతు మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

## పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్న కలెక్టర్



**అచ్చంపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
పదర మండలం మద్దిమడుగు గ్రామంలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించి మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్క నాటారు.

**వంకేశ్వరంలో మినీ స్టేడియం ఏర్పాటుకు చర్యలు**
అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం వంకేశ్వరం గ్రామంలో ప్రతిపాదిత మినీ స్టేడియం స్థలాన్ని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. సర్వే నంబర్ 254లోని ప్రభుత్వ భూమిని పరిశీలించి, త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు కల్పించేందుకు స్టేడియం నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, గ్రామ సర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి రమ్య, సర్వేయర్ విజయనిర్మల, స్థానిక ఎస్ఐ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఎమ్మెల్యే

**అశ్వారావుపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రజలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండటమే తన బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు కేపీఎస్ విద్యార్థుల ఎంపిక

**కోరుట్ల, ఆగస్టు 04 (తెలంగాణ వాణి)**
జగిత్యా ల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కోరుట్ల పట్టణానికి చెందిన కేపీఎస్ విద్యార్థుల జి.అనియా,జి. రివాన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల జూలై 24న జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించి న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జి.అనియా అండర్ 10,జి.రివాన్ అండర్ 8,60 మీటర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన కోరుట్ల పట్టణానికి చెందిన కేపీఎస్ విద్యార్థులు జి. అనియా,జి.రివాన్ లు ఈ నెల 7,8 తేదీలలో హను మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలొ పాల్గొంటారని వెల్లడించారు. వీరిని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అభినందిస్తూ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోతుల్లోనూ అదే ప్రతిభ కనబరిచి రాణించాలని ఆశీర్వదించారు.



# ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: మంత్రి సీతక్క

**ములుగు, ఆగస్టు 3 (తెలంగాణ వాణి):**
విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో రాణించేలా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు. గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులకు సంస్కారం, ధ్యానం వంటి మంచి అలవాట్లు అవసరమన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాబోయే పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచేలా బోధన అందించాలని కోరారు.విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి సంరక్షించాలని, పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థులకు అందించే ఆహారాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# అండర్‌గ్రౌండ్ పోస్టుల భర్తీ వేగవంతం చేయండి

**నూతన జిఎం ను కలిసిన ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు ఎండి రజాక్**
**కొత్తగూడెం, ఆగస్టు 4: (తెలంగాణ వాణి)**
అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫెస్ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన సింగరేణి జీఎం (పర్సనల్) కిరణ్ కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జీఎం కిరణ్ కుమార్ స్పందిస్తూ సమస్యను సానుకూలంగా పరిశీలించి, రీజియన్ పరిధిలోని అంశాలను అధ్యయనం చేసి అండర్‌గ్రౌండ్ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అండర్‌గ్రౌండ్ కార్మికులకు ఖాళీ పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని ఎండీ రజాక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుడిగా రాజేశ్వరరావు, మాలరపు కోమరయ్య, జల్లి కిరణ్, లాగల అజయ్, వినోద్, కాసిం, మురళి, సంతోష్, రమేష్, రవీందర్, రవి, మల్లికార్జున్, సందీప్, నజీర్, ఎస్. మహేష్, ఉపేందర్ రావు, పలికే ఉపేందర్, కిరణ్ కుమార్, కే. మహేష్, సాయి సందీప్, దీపక్, నాగార్జున్, ఈశ్వర్, సునీల్, రాజ్ కుమార్, జి. సునీల్, ఆసిఫ్, క్రాంతికుమార్, హరికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం

**జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**
**వేములవాడ/రుద్రంగి: ఆగస్టు 04 (తెలంగాణ వాణి)**
తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ప్రధాన లక్ష్యమని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమమే ధ్యేయమని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్ ల నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన టీయూడ బ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని సభ్యులకు సభ్యత్వ రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసు కెళ్లి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జర్నలిస్టులంతా ఐకమత్యంగా ఉండి తమ హక్కులు,సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయా లని పిలుపునిచ్చారు. రుద్రంగి ప్రెస్ క్లబ్ బలోపే తానికి జిల్లా కమిటీ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుంద ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ,రుద్రంగి ప్రెస్ క్లబ్ బాధ్యులు గసికంటి రాజు,కత్తి రాజు,గుగ్గిళ్ల తిరుపతి,తుమ్మనపెల్లి నరేందర్,పిసారి కిషన్, నెరేళ్ల శేఖర్,ఎల్లల నర్సా రెడ్డి,లింగంపెల్లి గంగాధర్, దెగావత్ తిరుపతి,నంద్యా డపు శ్రీనివాస్,మండలోజి ఉదయ్,సుంచు అనిల్,తర్రె మునీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం : ఎస్సీ, ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అన్నారు.రోస్టర్ అమలు పకడ్బందీగా ఉండాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సూచించారు. బక్కి వెంకయ్య అధ్యక్షతన మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, పదోన్నతులు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగుల సంక్షేమంపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ సభ్యులు, ఎంఎంసీ ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**రోస్టర్ అమలులో ఎలాంటి మినహాయింపులు వద్దు**
ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని శాఖల్లో రోస్టర్ విధానాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా అమలు చేయాలని చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను అత్యవసర ప్రాతిపదికన భర్తీ చేయాలని, పదోన్నతుల్లో రోస్టర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేసి అర్హులైన ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం**
ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సేవా, పదోన్నతి సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉద్యోగుల భద్రత దృష్ట్యా గ్రూప్ ఇన్సూరెన్స్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కమిషన్ సూచనలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక లైజన్ అధికారిని నియమిస్తామని, అన్ని కాంట్రాక్ట్ పనుల్లో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. కార్పొరేషన్ ఏర్పడిన నేపథ్యంలో రోస్టర్ విధానాన్ని నిబంధనల ప్రకారం ప్రారంభం నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో కమిషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, ఎంఎంసీ జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యూడీఐడీ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్

: యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూడీఐడీ సేవల అమలుపై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల వారీగా యూడీఐడీ దివ్యాంగుల నమోదు, పెండింగ్ దరఖాస్తులు, వివిధ రకాల వైకల్యాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. దవాఖానల్లో జరుగుతున్న సివిల్ పనులు, తెలంగాణ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటికే కేటాయించిన వైద్య పరికరాలు, ఇంకా అవసరమైన పరికరాల పై కూడా సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్ కేసులను తగ్గించేందుకు క్యాంపుల నిర్వహణను మరింత తరచుగా చేపట్టాలని, ప్రతి క్యాంపులో ఎక్కువ మంది లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని, మరిన్ని వైద్య స్పెషాలిటీలను అందుబాటులో ఉంచి వివిధ రకాల వైకల్యాల నిర్ధారణ చేపట్టాలని అన్నారు.

అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగుల దరఖాస్తులను వివిధ రకాల వైకల్యాలకు అనుగుణమైన ఆసుపత్రులకు సరైన విధంగా రిఫరల్ చేసేలా డేటా ఎంట్రీ ఆపరేటర్లతో పాటు సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి అర్హుడైన దివ్యాంగుడికి సమర్థవంతంగా వైకల్య నిర్ధారణ చేసి యూడీఐడీ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. యూడీఐడీ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు మొత్తం 9,136 దరఖాస్తులు అందగా, 6,959 యూడీఐడీ కార్డులు జారీ చేసినట్లు, 1,999 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిలో 857 మంది దరఖాస్తుదారులకు స్లాట్లు కేటాయించగా, 1,142 మంది వైద్య నిర్ధారణకు మిగిలి ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, డీఆర్వో డాక్టర్ నారాయణ, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్, ఆర్ఎంఓ డా. కవిత, కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి డా. సంతోష్ బాబు, మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రి డా. అనిల్ కుమార్, గోల్కొండ ఏరియా ఆసుపత్రి డా. కౌసర్ అస్రా, నిలోఫర్ చిన్నారుల ఆసుపత్రి డా. విజయ్ కుమార్, సరోజిని దేవి కంటి ఆసుపత్రి డా. శివరెడ్డి, మానసిక ఆసుపత్రి డా. శివప్రసాద్, ఈఎన్‌టీ ఆసుపత్రి డా. బెంజమిన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలి

### సీఐటీయూ జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకరరావు



**ఎర్రుపాలెం, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకరరావు పిలుపునిచ్చారు. బనిగండ్లపాడు పీహెచ్‌సీలో ఆశా వర్కర్ల సమస్యలపై మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించారని విమర్శించారు. కార్మికులు ఐక్యంగా పోరాటాల్లో పాల్గొని జైల్ భరోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి, సంధ్య రాణి, వెంకట రమణ, ఏసుమణీ, విజయలక్ష్మీ, సుజాత, నాగమణి, వై నాగమణి తదితరులు పాల్గొన్నారు

## వర్షాభావ పరిస్థితుల్లో మిరప సాగు తగ్గించాలి

### మధిర రైతువేదికలో జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ సూచన






**మధిర, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
ఎల్‌నీనో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు మిరప సాగును నియంత్రించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ సూచించారు. మధిర రైతువేదికలో నర్సరీ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మిరప ఏడు నెలల కాలపరిమితి గల పంట అని, సాగు ప్రారంభం నుంచి కోత వరకు ప్రతి దశలో సమృద్ధిగా నీటి అవసరం ఉంటుందని తెలిపారు. అధిక పెట్టుబడితో కూడిన ఈ పంటను ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో విచక్షణతో సాగు చేయాలని రైతులకు సూచించారు. నర్సరీ యజమానులు నర్సరీల్లో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించి, రైతులకు నాణ్యమైన మొక్కలను మాత్రమే అందించాలని ఆదేశించారు. నర్సరీ చట్టంలోని నిబంధనలను ప్రతి నర్సరీ యజమాని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎ.విష్ణు, నర్సరీ యజమానులు, రైతులు, పాల్గొన్నారు.

## ఏటూరునాగారం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### మంత్రి సీతక్కకు సర్పంచ్ కాకులమర్రి శ్రీలత వినతి



**ఏటూరునాగారం, ఆగస్టు 3 (తెలంగాణ వాణి):**
ఏటూరునాగారం గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత రాష్ట్ర మంత్రి సీతక్కను కోరారు. గ్రామంలో చెత్త సేకరణ కోసం రెండు ట్రాక్టర్లు (ట్రాలీలతో సహా), అదనంగా ముగ్గురు ఎంపీడబ్ల్యూ సిబ్బంది నియామకం, డ్రైనేజీ నిర్మాణం, పూడికతీత, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైప్‌లైన్‌ల ద్వారా నిరంతర తాగునీటి సరఫరాకు నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ పోస్టుల భర్తీకి ఐఎన్‌టీయూసీ వినతిపత్రం



**కొత్తగూడెం, ఆగస్టు 4: (తెలంగాణ వాణి)**
అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫెస్ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన సింగరేణి జీఎం (పర్సనల్) కిరణ్ కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం కిరణ్ కుమార్ స్పందిస్తూ సమస్యను సానుకూలంగా పరిశీలించి, రీజియన్ పరిధిలోని అంశాలను అధ్యయనం చేసి అండర్‌గ్రౌండ్ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అండర్‌గ్రౌండ్ కార్మికులకు ఖాళీ పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని ఎండీ రజాక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుడిగా రాజేశ్వరరావు, మాలరపు కోమరయ్య, జల్లి కిరణ్, లాగల అజయ్, వినోద్, కాసిం, మురళి, సంతోష్, రమేష్, రవీందర్, రవి, మల్లికార్జున్, సందీప్, నజీర్, ఎస్. మహేష్, ఉపేందర్ రావు, పలికే ఉపేందర్, కిరణ్ కుమార్, కే. మహేష్, సాయి సందీప్, దీపక్, నాగార్జున్, ఈశ్వర్, సునీల్, రాజ్ కుమార్, జి. సునీల్, ఆసిఫ్, క్రాంతికుమార్, హరికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొంతుకుంట చెరువు నీళ్ల కోసం రైతులు ఆందోళన

**అశ్వారావుపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
వర్షాకాలం సీజన్ ప్రారంభమై సాగు పనులు వేగవంతమవుతున్న సమయంలో నీళ్లు లేక పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళనతో అశ్వారావుపేట దొంతుకుంట చెరువు ఆయకట్టు రైతులు తీవ్ర నిరసనకు దిగారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు నిర్మించిన మట్టికట్టను జేసీబీ సాయంతో తొలగించి, చెరువులోకి నీటిని మళ్లించారు.

**రూ.5 కోట్ల అభివృద్ధి పనులే శాపంగా మారాయా..?**
దొంతుకుంట చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. పనుల్లో భాగంగా అధికారులు చెరువు చుట్టూ మట్టికట్టలు వేసి, చెరువులోకి వచ్చే సహజ నీటి ప్రవాహాన్ని, కాలువలను పూర్తిగా మూసివేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పంటల సాగుకు నీరు అత్యవసరంగా మారింది. చెరువులోకి నీరు రాకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందారు. ఈ సమస్యపై అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా, నివేదించినా స్పందన లేకపోవడంతో రైతులు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం జేసీబీతో మట్టికట్టను తొలగించి చెరువులోకి నీటిని మళ్లించారు. దీంతో వర్షపు ప్రవాహ నీరు చెరువులోకి చేరడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. “మాకు అభివృద్ధి కంటే ముందే పంటలకు సాగునీరు ముఖ్యం. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా స్పందించకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది” అని బాధిత రైతులు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో సాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, ఇకనైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి రామకృష్ణ, కంచర్ల ప్రసాద్, దుర్గాప్రసాద్ తదితర రైతులు పాల్గొన్నారు.





## కేంద్రంలో మోడీ ప్రభుత్వం విధానాల వల్ల కార్మికులకు, కష్టజీవులకు తీరని నష్టం



**అశ్వారావుపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేటలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల దేశంలోని కార్మికులు, కష్టజీవులకు తీరని అన్యాయం జరుగుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వినాయకపురం ప్రాజెక్టు పీహెచ్‌సీలో ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ ప్రశ్నించే వారిపై నియంతృత్వ ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించి లేబర్ కోడ్‌లను అమలు చేస్తోందని, వ్యవసాయ రంగంలో దిగుమతి సుంకాల రద్దుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంత్యోదయ ఆహార భద్రత పథకంలో మార్పులు చేసి పేదలకు అందే 35 కిలోల బియ్యాన్ని రద్దు చేసి, ఒక్కొక్కరికి 7 కిలోల బియ్యం మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదనలు పేదరికాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పనిదినం అమలు చేయడంతో పాటు కనీస వేతనం రూ.42 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వినాయకపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నందితకు, హెచ్‌వి దుర్గకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగమణి, వాణి, రత్న, శాంతి, వెంకాయమ్మ, సుజాత, శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.



## చెట్ల కొమ్మల తొలగింపుతో విద్యుత్ అంతరాయం నివారణ

**జూలూరుపాడు, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
అంబేద్కర్ కాలనీలో తరచూ విద్యుత్ అంతరాయాలకు కారణమైన విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను జూలూరుపాడు లైన్‌మెన్ భాస్కర్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. సమస్యపై వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా సజావుగా ఉండేలా చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ సిబ్బందికి అంబేద్కర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ మనీపేరుతో రూ.13 లక్షలు మోసం చేసిన నిందితుడు అరెస్ట్

**మోసానికి ఉపయోగించిన బ్లాక్ పేపర్లు, రసాయన ద్రావణాలు స్వాధీనం**

**అశ్వరావుపేట ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లాక్ మనీ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న పత్తిపాటి ప్రేమ్ చందు అనే నిందితుడిని అశ్వారావుపేట పోలీ సులు అరెస్ట్ చేశారు. బ్లాక్ పేపర్లనుప్రత్యేక రసాయనద్రావ ణం లో ముంచితే రూ.500 నోట్లుగా మారుతాయనినమ్మించిరూ.11 లక్షలుతీసుకున్నట్లుఅనంత రం రసాయనాలకొనుగోలుపేరు తో మరో రూ2లక్షలుతీసుకుని మొ త్తం రూ13లక్షలు అశ్వారావుపే టకుచెందినమదుబాబును మో సం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు గతంలో కూడా నకి లీ కరెన్సీమోటార్ సైకిళ్ళ దొంగ తనంమరియు ఇతర కేసుల్లో బాచుపల్లి, రామచంద్రపురం మరియు కూకటపల్లి పోలీస్ స్టేషన్లలో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లి వచ్చినట్లు విచార ణలో వెల్లడైంది. నిందితుడి వద్ద నుండి మోసానికి ఉపయోగించి న క్రిందివస్తువులనుపోలీసు లు స్వాధీనంచేసుకున్నారు 500 నోట్ల పరిమాణంలో కట్ చేసిన 20,000 బ్లాక్ పేపర్లు (20 కట్ట లు) బ్లాక్ పేపర్లను నోట్లుగా మా రుస్తామనిచెప్పేందుకు ఉపయోగించిన రెండు రసాయన ద్రావ ణాల సీసాలు నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు న మోదు చేసిస్వాధీనం చేసుకు న్న వస్తువులనుసీజ్ చేసిఅరె స్ట్ చేయడం జరిగింది. ప్రజలకు విజ్ఞప్తి బ్లాక్ మనీనకిలీ నోట్లు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే వ్య క్తులను నమ్మవద్దు. ఇటువంటి మోసాలకు గురికాకుండా అప్ర మత్తంగా ఉండాలని అనుమా నాస్ప వ్యక్తులు లేదా సంఘట నలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వా ల ని అశ్వారావుపేట పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## తల్లిపాలు ప్రతి బిడ్డకు అమృతం: మంత్రి సీతక్క



**ఏటూరునాగారం, ఆగస్టు 3 (తెలంగాణ వాణి):**
అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏటూరు నాగారం ఐటిడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృత్వం గొప్ప వరమని, తల్లిపాలు ప్రతి బిడ్డకు అమృతంతో సమానమని అన్నారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడంతో పాటు తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే అందించాలని, అనంతరం రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. దీంతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది మాతృహృదయంతో పనిచేసి పిల్లల ఎదుగుదలకు కృషి చేయాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై వేధింపుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి ఈ.పీ. ప్రేమలత, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు , ఆగస్టు 4, (తెలంగాణ వాణి):**
రానున్న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.



## గడ్డపోతారం మున్సిపాలిటీలో పట్టభద్రుల ఎంఎల్ సి చిన్నమైల్ అంజిరెడ్డి పర్యటన



**పటాన్ చెరు, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
మున్సిపాలిటీ లోని వావిలాల గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2 తరగతి గదులు నిర్మించిన మోల్డ్ టెక్ ప్యాకేజింగ్ లిమిటెడ్ వారు నిర్మించిన గదుల ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గడ్డ పోతారం మున్సిపాలిటీ కన్వీనర్, అధ్యక్షులు మద్దూరి రాజు తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, నలగండ్ల అశోక్ కుమార్, ఎ. బాను కిరణ్, వడ్ల సత్యనారాయణ, వి. వేణుయాదవ్, వై. వెంకటేష్, పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను ప్రజల భాగస్వామ్యంతో బలోపేతం చేద్దాం: సర్పంచ్

**పెద్దపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతో వాటిని మరింత బలోపేతం చేయాలని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ జూపాక మమత--శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచే ఉద్దేశంతో తమ ఇద్దరు కుమారులను గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, తిగుట్ల శ్రీనివాస్, బరుపాటి చొక్కయ్య, గ్రామ కార్యదర్శి రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**పటాన్ చెరు, ఆగస్టు 4, (తెలంగాణ వాణి)**
రుద్రారం గ్రామ శివారులోని పెద్ద చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పటాన్ చెరు పోలీసులు తెలిపారు. మృతుడు సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మృతుడు తన దుస్తులను చెరువు కట్టపై వదిలి వేసి చెరువు లోకి దిగి మునిగి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటనపై పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మృతుడి ఆచూకీ లేదా వివరాలు తెలిసిన వారు, అతని కుటుంబ సభ్యులు, లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే పటాన్ చెరు పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు



# ధూపదీప నైవేద్య అర్చక సంఘ కార్యవర్గ కమిటీ ఎన్నిక

**రాజపేట, ఆగస్టు 4:(తెలంగాణ వాణి విలేకరి)**
రాజాపేట మండల దీప దూప నైవేద్య అర్చక సంఘం మంగళవారం రోజున రాజాపేట లోని శ్రీ పుట్ట హనుమాన్ దేవాలయములో శ్రీ చలివేదుల వెంకట రామ కృష్ణ ప్రసాద్ పంతులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు అందరూ హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా వైరాగ్యం చంద్రశేఖర్( శివాలయం పూజారి రాజాపేట) ఉపాధ్యక్షునిగా వేదాటి విక్రమ్ శర్మ ప్రధాన కార్యదర్శిగా తిరునహరి వెంకటేష్ సహాయ కార్యదర్శిగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కోశాధికారిగా తిరుక్కోవల్లూరు పాండురంగ స్వామి ప్రధాన సలహాదారులుగా నల్ల విష్ణు బొమ్మ కిషోర్ శంకుభద్రప్ప ను మంగవెల్లి చైతన్య వేదాటి సత్యనారాయణ శర్మ చెడదీపు కృష్ణ పెంట సత్యనారాయణ రేగొండ పాండురంగం తిరుక్కోవల్లూరు వెంకట భాస్కర్ శంకు కోటేశ్వర్ రాగపురం వెంకటేశం దేవరాజు నాగరాజు నీలా శివకృష్ణ ఏల విటల్ జిలుకర ఉపేంద్ర అంబరీష్ కుమార్ అందరి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



## తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం : కౌన్సిలర్ ముత్యం



**వేములవాడ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
వేములవాడ మున్సిపాలిటీ 17వ వార్డులో జాతీయ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ అంజమ్మ,అంగన్‌వాడీ టీచర్లు, మిరియాల శోభ, అంగన్వాడి ఆయా విజయ, గర్భిణీ స్త్రీలు సితార, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, జెడ్పీ పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన తీరును పరిశీలించి వారితో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ గణేష్, ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో




**కోరుట్ల రూరల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఎల్‌నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థులు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరుట్ల ఎంపీడీవో వోదెల రామకృష్ణ సూచించారు. యూసుఫ్‌నగర్‌లో నిర్వహించిన ఎల్‌నినో అవగాహన, జీపీడీపీ--2026-27 గ్రామసభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రతి పొలానికి పంటకుంటలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించాలని తెలిపారు. అనంతరం జీపీడీపీ--2026-27 బడ్జెట్, గ్రామాభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, పంచాయతీ కార్యదర్శి పృథ్వీ , వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి , అంగన్వాడి సూపర్వైజర్ అలేఖ్య , అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వివో ఏలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వానలతో పొంగిపొర్లిన పోచారం ప్రాజెక్టు.. రైతుల్లో ఆనందం

**నాగిరెడ్డిపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిపోయి మంగళవారం ఓవర్‌ఫ్లో ప్రారంభమైంది. ప్రాజెక్టులోకి సుమారు 2,150 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, 21 అడుగుల పూర్తి నీటిమట్టానికి చేరడంతో అలుగు పొంగిపొర్లుతోంది. దీంతో ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురించాయని ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద ఇరిగేషన్, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంజీర పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచించింది.



## సేవా కార్యక్రమాలతో పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను జమ్మికుంటలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం, గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జె.కె., కుమార్, శ్రీకాంత్, మహేష్, రమేష్‌తో పాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ కోతలపై అఖిలపక్షాల నిరసన

**హుస్నాబాద్ ఆగస్టు 04(తెలంగాణ వాణి ఆర్.సి)**
వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ హుస్నాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మంగళవారం బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు సంయుక్తంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. గత యాసంగి సీజన్‌లో కూడా 24 గంటలకు బదులుగా 18 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేశారని పేర్కొన్నారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా బావుల్లో 3



నుంచి 8 గంటల పాటు మాత్రమే నీరు అందుబాటులో ఉంటోందని, పొలాలు దున్నే ఈ సమయంలో బోర్లపై ఆధారపడే రైతులకు కనీసం 18 గంటల విద్యుత్ అవసరమని తెలిపారు. మొక్కజొన్న, పత్తి, వరి, కంది పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినప్పటికీ రైతులకు తగినంత విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు.రైతులకు ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్ హామీని ప్రభుత్వం అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అఖిలపక్ష పార్టీ నాయకులు బీలు నాయక్, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బత్తుల శంకర్ బాబు, చిత్తారి శ్రీనివాస్, మారేపల్లి సుధాకర్, బొజ్జ హరీష్, విజయభాస్కర్, వరియోగులఅనంతస్వామి, మొగిలిపాక శ్రీనివాస్, యాస శ్రీనివాస్, తిరుపతి నాయక్, ఇరుగు రమేష్, రైతులు రాఘవరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిమళ కాలనీలో సమగ్ర వైద్య శిబిరం

**జమ్మికుంట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనుగుల గ్రామపంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో సమగ్ర వ్యాధి నిర్ధారణ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో హెచ్ఐవీ, హెపటైటిస్-బి, సిఫిలిస్, టీబీ, బీపీ, మధుమేహం తదితర పరీక్షలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సలహాలు అందించారు. అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులను నివారించాలని సూచించారు. లెప్రసీ బాధితులకు ప్రత్యేక పాదరక్షలు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ కార్తీక్, డీపీఎంవోలు



కృపలాదేవి, ప్రకాశ్‌రావు, సీహెచ్‌వో సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏఎన్ఎంలు మనీ, రజిత, ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, టీబీ స్క్రీనింగ్ సిబ్బంది శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత దొంగలను పట్టించిన యువ రైతులు..

**శంకరపట్నం, ఆగస్ట్ 04 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ఫోర్ వే లో కేశవపట్నం పై గల బ్రిడ్జిపై రోడ్ నిర్మాణ కార్మికులు పని చేస్తుండగా మరో ఇద్దరు కార్మికులు బ్రిడ్జి కింద డీజిల్ తో కేబుల్ వైర్లను కాల్చడం సమీప యువ రైతులు గమనించారు. వాగు వెంట ఉన్న వ్యవసాయ మోటర్లు, కేబుల్ వైర్లు చోరీకి గురవుతుండడంతో అనుమానం కలిగిన రైతులు కొత్తపెల్లి అనిల్, సంపత్, చెన్నవేణి హరీష్, నిజానపు శివాజీ కేబుల్ వైర్లను కాల్చుతున్న యువకులను పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ కానిస్టేబుల్ వంశీకృష్ణ వారిని విచారించి, కేబుల్ వైర్లను కాల్చి తీసిన కాపర్ వైర్, అనుమానిత వ్యక్తిని స్టేషన్ కి



విచారణ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్

**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 4:( తెలంగాణ వారి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మరెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిఒచారు . ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు . తల్లిపాల వారోత్సవాలను ఉద్దేశించి పెద్దలు మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను , సూచనలను తెలియజేశారు . పౌష్టికాహారాన్ని స్వీకరించాలని , ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని , సమయపాలన పాటిస్తూ ఆహారాన్ని స్వీకరించాలని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్ ,ఉప సర్పంచ్ జయరాజు, అంగన్వాడి సమన్వయకర్తలు వజ్రవ్వ ,



ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ఆశ వర్కర్ సావిత్రి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## పోచారం డ్యామ్ వరద ఉధృతిని పరిశీలించిన అదనపు కలెక్టర్

**మెదక్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
హవేలీఘనాపూర్ మండలంలోని పోచారం అభయారణ్యం, పోచారం డ్యామ్‌ను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం డ్యామ్ పరిస్థితిని సమీక్షించి అక్కడి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింధు రేణుక, ఆర్ఐ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## నమిల, బసంతాపురంలో ఉచిత పశువైద్య శిబిరాలు



**రాజాపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
రాజాపేట పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నమిల, బసంతాపురం గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు పులి రాజు, మెండు రత్నమాల సత్తిరెడ్డి శిబిరాలను ప్రారంభించారు. శిబిరంలో గర్భ నిర్ధారణ పరీక్షలు, పశువులకు సాధారణ చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు అందించి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. మొత్తం 384 పశువులకు చికిత్సలు అందించగా, 124 మంది రైతులు లబ్ధి పొందారు. సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డ్, వార్డ్ మెంబర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రఘునాథపురం డాక్టర్ భాస్కర్, బసంతాపురం గోపాలమిత్ర మహేష్ బసంతపురం గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు. సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## నల్లవాగు జలాశయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు జలాశయాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయంలో నీటి నిల్వలు, కాలువల పరిస్థితిని సమీక్షించి రైతులకు అవసరమైన సమయంలోనే సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజా ప్రభుత్వానికి ప్రకృతి అండగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కాలువల పూడికతీత, బుష్ కటింగ్ పనులు చేపట్టకపోవడంతో నీరు వృథా అయ్యిందని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి సాగునీటిని అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు,కాంగ్రెస్ నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.







## అచ్చమ్మకుంట తండాలో తల్లిపాల వారోత్సవాలు

**దేవరకొండ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
దేవరకొండ మండలంలోని అచ్చమ్మకుంట తండా అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్వైజర్ డి. చిట్టెమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌పూర్ అంగన్‌వాడీలో అన్నప్రాసన కార్యక్రమం



**జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: జగిత్యాల పట్టణంలోని ఉస్మాన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు తొలి టీకాలా పనిచేస్తాయని, రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. అనంతరం తల్లులు, చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించి గర్భిణులు, బాలింతలకు శిశు సంరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రిజ్వానా బేగం, షాహిన్ సుల్తానా, తిరుమల, గజాల జబీన్, సబిహా సుల్తానా, శ్రీదేవి, రజిత, మాధవి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మీచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామంలోని మీచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ట్రస్ట్‌లోని చిన్నారులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై ఆరా తీసి, పరిసరాలను పరిశీలించారు. ట్రస్ట్ నిర్వహణ, కార్యకలాపాల వివరాలను సంబంధిత నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ గణేష్, ఎంపీఓ రామకృష్ణ రాజు, అమ్మక్కపేట సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జె ఎన్ వెంకట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



**పటాన్‌చెరు, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
తెలంగాణ కెరటం పత్రిక ఎండీ, ఎడిటర్ కుక్కల రాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ కెరటం స్టేట్ ఇన్‌చార్జ్ షేక్ మెహబూబ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కల రాజు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ దస్తగిరి (చోటు), బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్బు అలి ఖురేషి, రిపోర్టర్లు నరేష్, సంతోష్ గుప్తా, నవీన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

## బీజేపీకి షాక్..
## బీఆర్ఎస్‌లో చేరిన ముగ్గురు సర్పంచ్‌లు



**ఇల్లంతకుంట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలానికి చెందిన ముగ్గురు సర్పంచ్‌లు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సిరిసేడు సర్పంచ్ కుమార్--శ్యామల, వంతడుపుల సర్పంచ్ రాజేష్- మాధవి, టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు వారికి సూచించారు.

## నల్లవాగు జలాశయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**కంగ్టి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు జలాశయాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయంలో నీటి నిల్వలు, కాలువల పరిస్థితిని సమీక్షించి రైతులకు అవసరమైన సమయంలోనే సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజా ప్రభుత్వానికి ప్రకృతి అండగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కాలువల పూడికతీత, బుష్ కటింగ్ పనులు చేపట్టకపోవడంతో నీరు వృథా అయ్యిందని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి సాగునీటిని అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు,కాంగ్రెస్ నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలు కుటుంబ వాతావరణాన్ని కల్పించాలి: అదనపు కలెక్టర్



**జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ అమ్మకపేట్‌లోని మిచ్చమ్మ చారిటీస్, కోరుట్లలోని మాతృ సేవా సంస్కృతి బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న విద్య, ఆరోగ్య సేవలు, పోషకాహారం, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతను పరిశీలించి, బాలలతో మాట్లాడారు. బాలల సంరక్షణ కేంద్రాలు పిల్లలకు కుటుంబ వాతావరణాన్ని కల్పించేలా ఉండాలని, వారి శారీరక, మానసిక, విద్యా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**జగిత్యాల:ఆగష్టు 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం దరూర్ క్యాంప్‌లోని ఈవీఎంలు భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములోని ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతినెలా ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఉండేలా చూడాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేదరికం, సామాజిక వివక్షలే మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలు

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజైలియు నియుమై





**పటాన్ చెరు ఆగస్టు 4, (తెలంగాణ వాణి):**
పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజైలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణా కు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు. అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తున్నాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా: వైద్య నిపుణులు




**తిమ్మాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వాగీశ్వరి ఫార్మసీ కళాశాలలు, చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. గీతాభవన్ నుంచి మాతా–శిశు ఆసుపత్రి వరకు అవగాహన రన్ నిర్వహించగా, అనంతరం వాగీశ్వరి కళాశాలలో సదస్సు జరిగింది. తొలి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ముర్రుపాలు శిశువుకు తొలి టీకాలాంటివని వైద్య నిపుణులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు నాటికలు, పోస్టర్ ప్రదర్శనల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు వినోద్, సిహెచ్. ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఐక్యూఏసీ సమన్వయకర్త ఎలిగేటి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సాయి చరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించండి
- ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగ్యస్వామ్యం మరింత పెరగాలి
- బాల వికాస ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం
- అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**పటాన్ చెరు,/జిన్నారం, ఆగస్టు 4, (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్ చెరు నియోజక వర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధి లోని వావిలాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని అన్నారు. విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, ప్రతిభకు కృషి తోడైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.
పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు విద్యారంగం అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రత్యక్షంగా చూస్తున్నానని.. వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను ఆదేశించారు. వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలో ఎమ్మార్పీఎస్ సమావేశం.. ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఠాగూర్ స్టేడియంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొని త్వరలో 22 వార్డులకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎఫ్ క్యాతనపల్లి మున్సిపల్ కమిటీని ప్రకటించి, ఇన్‌చార్జిగా మారపల్లి సాయికుమార్, కో ఇన్‌చార్జిలుగా రేణికుంట్ల సాయి అఖిల్, కవంపల్లి ప్రవీణ్, రేణికుంట్ల విద్యాసాగర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు ఆర్ముల్ల పోశం, కౌన్సిలర్లు కొప్పర్తి రాజశేఖర్, మంతిని మల్లమ్మ, ఎంఎస్పీ నాయకులు ఎల్లేసాని శ్రీనివాస్, దొమ్మటి రాజు, ఎంఈఎఫ్ నాయకులు ఎల్లేసాని అజయ్, రాచర్ల తారక్, గుడిసెల హసీన్, కిరణ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నినో ప్రభావశీగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన...



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 4 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం లోజరిగిన ప్రత్యేక గ్రామసభలు ఎర్దండి, గోదూర్,వర్షకొండ, ఇబ్రహీంపట్నం మండలంలో వర్షకొండ లో ఎంపీఓ రామకృష్ణ రాజు,గోధుర్ తహసీల్ధర్ ప్రసాద్,ఎర్దండి వ్యవసాయధికారి రాజ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ గణేష్.పాల్గొన్నరు. ఇబ్రహీంపట్నం లో ఎంపీడీఓ గణేష్.మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక,ఎస్ బి ఎం స్వచ్ఛభారత్ రూల్స్, జలసిరి వంటి అంశాల పైన ఎల్నినో ప్రభావం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఎస్ బి ఎం స్వచ్ఛ భారత్ లో గల ప్రతి గ్రామములో నాలుగు రకలా చెత్త డబ్బాలు తడి, పొడి, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త అని ఉంటాయని వాటిని ఏ విధంగా వాడాలో లో ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో చేయాలవల్సిన పనులా వివరాలు జలసీరి వల్ల మనం నీటిని భవిష్యత్తులో ఏ విధముగా ఉపయోగపడునో వివరించారు.గ్రామ సభలో సర్పంచ్ లు, పాలకవర్గసభ్యులు మహిళలు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడి కుటుంబానికి పోలీసుల అండ

**వీణవంక, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయిన మామిడాలపల్లి గ్రామానికి చెందిన కార్పెంటర్ రాజ్‌కుమార్ కుటుంబానికి వీణవంక పోలీసులు అండగా నిలిచారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి సమక్షంలో బాధితుడి ఇద్దరు కుమార్తెల పేరుపై రూ.60 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఏసీపీ పేర్కొన్నారు. ఆర్థికంగా స్థోమత ఉన్న దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా కుటుంబానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షానికి ఇల్లు కూలి త్రుటిలో తప్పిన ప్రమాదం



**కంగ్టి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
సంగారెడ్డి జిల్లా పీఎం దామరగిద్ద గ్రామంలో భారీ వర్షాలకు పంచారే తులసిరామ్, విఠల్‌రావు ఇంటి పైకప్పు, గోడలు కూలిపోవడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఇంట్లోని నిత్యావసర వస్తువులతో పాటు సుమారు రూ.50 వేల నగదు మట్టిలో పూడిపోయింది. ఘటన స్థలాన్ని సందర్శించిన ఉపసర్పంచ్ సుభాష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తక్షణ సాయం అందించడంతో పాటు వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లకూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెలదర్ మారుతి, సుగ్రలే రాంచందర్ రావు, ఉపరి పండరి, ముత్యాల మచ్చుందర్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దిగువ మానేరు జలాశయంలో యువకుడు మృతి.. భద్రతా లోపాలపై విమర్శలు



**తిమ్మాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా స్నేహితులతో కలిసి దిగువ మానేరు జలాశయానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది. జలాశయం వద్ద హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు, గస్తీ లేకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపించారు. గతంలో పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని విమర్శిస్తూ, వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.








## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు వినతి

**నల్గొండ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు, సంక్షేమ హాస్టళ్ల మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ--ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి విజయేంద్రిర బోయికి వినతిపత్రం అందజేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఇంటర్ స్కాలర్‌షిప్‌ను పెంచడంతో పాటు పీజీ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పూర్తి ఫీజును ప్రభుత్వం భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వలిగొండ శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఓయూ ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ విమర్శలు గుప్పించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, కమిషనర్‌పై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారుల తీరును సహించబోమని, కమిషనర్‌ను బదిలీ చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు భూమన్న గౌడ్, వెన్నంక శ్రీను, కృపానందం, బొబ్బర స్వర్ణలతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ




**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: సామాజిక సేవకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ లాడెన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 35 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మజీద్ సేవా స్ఫూర్తిని కొనసాగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, రాజా రమేష్, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి: మంత్రి గడ్డం వివేక్



**మందమర్రి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద అధికారులను ఆదేశించారు. మందమర్రిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులతో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని, అమృత్ 2.0 కింద నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, సెంట్రల్ లైటింగ్, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భోస్లే మోహన్‌రావు పాటిల్



**నిర్మల్ - భైంసా: ఆగస్టు 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా మండలం బాబుల్‌గావ్ గ్రామానికి చెందిన కథం లక్ష్మీబాయి మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భోస్లే మోహన్‌రావు పాటిల్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబానికి తన అండ ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.

## గ్రామాలను సందర్శిస్తూ వి.పి.ఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**ఇంద్రవెల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మంగళవారం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పనితీరును సమీక్షించారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పరేడ్‌ను పరిశీలించి, ప్రతి వారం తప్పనిసరిగా పరేడ్ నిర్వహించాలని సూచించారు. స్టేషన్ రికార్డులు, కేసు ఫైళ్లు, రిజిస్టర్లు, సీసీటీఎన్ఎస్ నమోదులను పరిశీలించిన ఎస్పీ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు కేసుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ వి.పి.ఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్ఠం చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచారం సేకరించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగేలా విధులు నిర్వహించాలని, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ. సాయన్న మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## మాతృ మరణాలు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**డీఎంహెచ్‌వో రాజశ్రీ**



**నిజామాబాద్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: మాతృ మరణాలను నివారించేందుకు గర్భిణులను తొలి 12 వారాల్లోనే నమోదు చేసి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రాజశ్రీ ఏఎన్ఎంలు, ఎంసీహెచ్ సూపర్వైజర్లకు సూచించారు. ప్రమాదకర లక్షణాలున్న గర్భిణులను ప్రత్యేకంగా గుర్తించి నిపుణుల ఆసుపత్రులకు సకాలంలో తరలించాలని, ఆశా కార్యకర్తలు ప్రసవం వరకు గర్భిణులకు అండగా ఉండాలని ఆదేశించారు. ప్రతి మాతృ మరణాన్ని సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మాతృ మరణాలు జరిగిన మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మాలపల్లి, సిరికొండ , గౌతమ్ నగర్, నుండి సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు , డాక్టర్ సికందర్ నాయక్ , ప్రొఫెసర్ డాక్టర్ ఉమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి ఇందు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శాలిని , డాక్టర్ వనిత , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిఖరా ,ఎస్ వో రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి. హెచ్.ఇ లు గన్ పూర్ వెంకటేశ్వర్లు , వివిధ పీహెచ్సీల నుండి వైద్యాధికారులు డాక్టర్ అరవింద్ ,డాక్టర్ రాణా ప్రతాప్, డాక్టర్ శరత్చంద్ర, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ భుజంగరావు



**నిజామాబాద్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో డీలర్లు ఆగస్టు 31లోపు పంపిణీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. రేషన్ బియ్యం తూకంలో తేడాలు, అవకతవకలు లేకుండా పంపిణీ చేయాలని, స్టాక్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అలాగే రేషన్ కార్డుదారులందరికీ ఆగస్టు 15లోపు ఈ-కేవైసీ పూర్తి చేయించి, అర్హులెవరూ రేషన్ కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.టీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి



**మందమర్రి ఆగస్టు 04 (తెలంగాణ వాణి)**
పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థుల చదువుకు, ఉన్నతికి దోహదపడే కంప్యూటర్ ల్యాబ్ ను మంగళవారం మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రాథోడ్ రమేష్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు యనాణ్యమైన సౌకర్యాల కల్పనలో భాగంగా బోధనా అభ్యసన ప్రక్రియలు మరింత వేగవంతమై విద్యార్థులు వికసించే విధంగా ప్రభుత్వం మంజూరు చేసిన కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఏ ఎక్సల్- ఎ ఎక్స్ ఐ ప్రోగ్రాముల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లలకు మరింతగా సహకరించే విధంగా ఉపయోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, భీమ్ పుత్ర శ్రీనివాస్, లలిత, రవి లు పాల్గొన్నారు.



## అమృత కలశాలు అందజేత

**లక్షెట్టిపేట, ఆగస్టు 4(తెలంగాణ వాణి).**
మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు రూ. 3000 విలువైన అమృత కలశాలు ( నిత్యావసర సరుకులను) రావుల అంజన్న సుజాత దంపతులు మంగళవారం అందజేశారు.తమ మనుమల జన్మదినం సందర్భంగా సత్యసాయి నగర్, ఇటిక్యాలకు చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు శ్రీ సత్య సాయి సేవా సమితి ప్రేరణతో నిత్యావసర సరుకులు అందజేసినట్లు ఆ దంపతులు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోటి వారికి వీలైనంత సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కార్యకర్త రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ జాగృతి మహా సభ కరపత్రాలను విడుదల చేసిన మహదేవ్ స్వామీజీ



**ఎల్లారెడ్డి ఆగస్ట్ 04 తెలంగాణ వాణి ప్రతినిధి**
బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిరంలో సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ కరపత్రాలను మంగళవారం సద్గురు మహాదేవ స్వామీజీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అంతకుముందు సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఈ నెల 9న ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ధర్మజాగృతి మహాసభ ఉంటుందని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో సనాతనులందరూ తరలిరావాలని ఆయన కోరారు. సనాతన జాగృతం చేయడానికి మహాసభ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు మహాసభకు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ సంఘాల నాయకులు హిందూ అభిమానులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

**అదనపు కలెక్టర్ చంద్రయ్య**



**లక్షెట్టిపేట్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్‌ను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, తరగతి గదులు, పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. వర్షాలతో ప్రభావితమైన పాఠశాల విద్యార్థుల చదువుకు అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణి



**మందమర్రి ఆగస్టు 04 (తెలంగాణ వాణి)**
మందమర్రి పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ నివాసి అయిన సుర శారద ప్రథమ కుమారుడు సుర వంశీ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి తనవంతు సాయంగా సుర శారద కుటుంబానికి మంగళవారం నిత్యవసర సరుకులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వద్దూరి సునీల్,సోషల్ మీడియా ఇన్చార్జ్ మూడారపు శేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,ఎం డి .జావీద్ ఖాన్,ప్రదీప్, రిత్విక్,పచ్చిక మహేందర్,సతీష్, మహేం దర్, భరత్,రహీం,వెంకటేశ్,కిరణ్ పాల్గొన్నారు.



## పంగ్రి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహణ

**నిర్మల్ - భైంసా: ఆగస్టు 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా మండలం పంగ్రి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకాష్ పటేల్,ఉప సర్పంచ్ నాగేందర్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకాష్ పటేల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు,పంటల సమృద్ధి కోసం గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తూ సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొని అమ్మవారిని భక్తిపూర్వకంగా పూజించారని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీతో పంగ్రి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## అంగన్వాడీల్లో చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రతిరోజూ నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వలస కూలీల పిల్లలకు కూడా పోషకాహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు, 'అభా' కార్డుల నమోదు, కొత్త భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ సమావేశాల్లో డిటిడివో నిహారిక, సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 14 గంజాయి మొక్కలు, 10 గ్రాముల గంజాయి స్వాధీనం




**జైనథ్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
మాదకద్రవ్యాల నిర్మూలన చర్యల్లో భాగంగా బేల మార్కెట్ యార్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి ఓ వ్యక్తి వద్ద నుంచి 10 గ్రాముల ఎండిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు మహారాష్ట్రలోని అతని వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న 14 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు భీమా గోవింద్ ఆత్రం (61)పై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జైనథ్ సీఐ జి. శ్రావణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ జి శ్రావణ్, బేల ఎస్సై మధు కృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-163 సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలి: ఎంపీ కడియం కావ్య

**హన్మకొండ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**



యాదాద్రి--వరంగల్ మధ్య ఎన్‌హెచ్-163పై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం ప్రాంతాల్లో సర్వీస్ రోడ్ల లింకులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు పెరుగుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మిత్రుని కుటుంబానికి రూ.63 వేల ఆర్థిక సాయం.



**ఎల్లారెడ్డి ఆగస్ట్ 04 తెలంగాణ వాణి ప్రతినిధి**
1989-90 పదో తరగతి మిత్ర బృందం మానవత్వానికి నిలువెత్తు దర్శనం. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన తోటి మిత్రుడు అబ్దుల్ ఖదీర్ కుటుంబానికి 1989-90 పదో తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు అండగా నిలిచి రూ.63 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వానికి చాటారు. అబ్దుల్ ఖదీర్ మృతి అనంతరం అతని కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని ఉద్దేశంతో మిత్రులు అందరూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం 63 వేల రూపాయలు పోగుచేసి ఆ మొత్తాన్ని అబ్దుల్ ఖదీర్ భార్య, కుమారులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చిన తమకు తెలియజేయాలని, భవిష్య భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, సాయిబాబా, సంగమేశ్వర్, గంగాధర్, సంబురాజు, హనుమాన్లు, శ్రీనివాస్ గౌడ్, సత్య కిరణ్, ప్రభుదాస్, శేషాద్రి యాదవ్, రషీద్, కాశీనాథ్, రమేష్ సింగ్ వారి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త హంగులతో వంశీ ఇంటర్ నేషనల్ స్టార్ హోటల్ విహాన ప్రారంభం

- హైదరాబాద్ కు దీటుగా హోటల్ విహాన ఆధునీకరణ
- అనుభవజ్ఞులైన షెఫ్స్ హోటల్ యాజమాన్యం
- అభిషేక్ గౌడ్, లేకజ్ లు వెల్లడి



**నిజామాబాద్ ఆగస్టు 04: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని పూలంగ్ చౌరస్తాలో ఉన్న వంశీ ఇంటర్నేషనల్ స్టార్ హోటల్ ఇప్పుడు విహాన సారథ్యంలో సరికొత్తగా రూపుదిద్దుకుంది. సోమవారం పూజా కార్యక్రమాలతో పునః ప్రారంభించినట్లు విహాన హోటల్స్ యజమానులు అభిషేక్ గౌడ్, లేకజ్ లు తెలిపారు. ఈ సందర్భంగా ముద్దాపురం కైలాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా హోటల్ ని రూపుదిద్దించమన్నారు. అత్యాధునిక హాంగులతో, రుచికరమైన వెజ్,నాన్ వెజ్ వంటకాలతో, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలలో సేవలందిస్తున్నామన్నారు. శాఖాహార ప్రియులకు ప్రత్యేకంగా శాఖహర విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు.అదేవిదంగా మ్యారేజ్,పుట్టిన రోజు,వివిధ శుభ కార్యక్రమాలు జరుపుకునే విధంగా బంకెట్ హాళ్లు నూతన అంగులతో రూపు దిద్దామని తెలిపారు. జిల్లా ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్, ఆగస్టు : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
బీజేఎల్పీ ఉపనేత , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి భారీ కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. అనంతరం మెగా రక్తదానం శిబిరం నిర్వహించగా.. పార్టీ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే పలు గ్రామాల నుండి డప్పుచప్పులు నడుమ సర్పంచులు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అదేవిధంగా పలువురు అభిమానులు ఎమ్మెల్యే పై ఉన్న అభిమానంతో టాటోలు వేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన మొదటి లక్ష్యం అని పేర్కొన్నారు.. దాదాపుగా ఇప్పటివరకు 1800 మంది రక్తదాన శిబిరంలో పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది. నమోదు చేసుకున్నవారు రక్తదాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజలు రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: ఐటీడీఏ పీవో మకరందు



ఆదిలాబాద్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి): గిరిజనులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరందు అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి గిరిజన రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, మందుల లభ్యతను పరిశీలించి వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జీసీసీ గోదాములను తనిఖీ చేసి స్టాక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గిరిజన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో రిమ్స్ డైరెక్టర్ డా. రాథోడ్ జైసింగ్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కుడిమేత మనోహర్, రిమ్స్ వైద్యులు, గిరిజన సహకార సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణిలో మీ-సేవా కేంద్రం ప్రారంభం

**వనపర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
: సీఎం ప్రజావాణిలో కొత్తగా ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 321 దరఖాస్తులు అందగా, వాటిలో అత్యధికంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, హోంశాఖలకు సంబంధించినవే ఉన్నాయి. ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని చిన్నారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఉమేందర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నారై సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి,



సమన్వయకర్త బొజ్జ అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సూర్యాపేట రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్‌కు వినతి

**నకిరేకల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
సూర్యాపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో సూర్యాపేటకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై ఆయనతో చర్చించి సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి అనుముల పూరి రవిబాబు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ, తండు శ్రీనివాస యాదవ్, ప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు సూర్యాపేట అభివృద్ధి కోసం రైల్వే స్టేషన్ సాధనే లక్ష్యంగా సూర్యాపేట ప్రజల



దశాబ్దాల కళ అయిన రైల్వే స్టేషన్లో సారకం చేసేందుకు అందరూ ఏకమై వినతి పత్రం అందజేయడం జరిగింది.



## స్మశాన వాటికలో పనులను పరిశీలించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట: ఆగస్టు 4(తెలంగాణ వాణి)**
నర్సంపేట వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా స్మశాన వాటికలోపేరుక పోయినటువంటి చెట్లను డోజరుతో తొలగిస్తున్నట్లు తెలిపారు..
ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు జవాన్ మాదాసి భరత్, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు..

## దండు మల్కాపురం గ్రామసభలో ఉద్రిక్తత



**చౌటుప్పల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
దండు మల్కాపురం గ్రామసభలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై వివరణ కోరుతూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి సభను బహిష్కరించారు. ప్రత్యేక అధికారి హయాంలో రూ.54 లక్షల లెక్కలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ గిర్కాటి నిరంజన్ కూడా కార్యదర్శి సహకరించడం లేదని ఆరోపించారు.

## స్మశాన వాటికల్లో వీధి దీపాల ఏర్పాటు



**హసన్‌పర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్‌లోని నాయి బ్రాహ్మణ, మున్నూరు కాపు, వారాల సంఘం స్మశాన వాటికల్లో స్థానికుల సౌకర్యార్థం కాంగ్రెస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్న రవీందర్, బాల్సుకురి శ్రీనివాస్, తాళ్లమధు, యస్ టి సుధాకర్, వీరస్వామి, శ్రీనివాస్, దాదిమధు, ఉప్పల రవీందర్ పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం : సూపర్వైజర్ భారతి



**వనపర్తి : ఆగస్టు 4, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కేంద్రంలోని దండు గేరి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతంలాంటివి. ఇది బిడ్డకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తల్లి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బిడ్డ ఎదుగుదలకు కావలసిన అన్ని విటమిన్లు, కొవ్వులు, ప్రొటీన్లు తల్లిపాలలో ఉంటాయి. ముర్రుపాలు బిడ్డలో వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. బిడ్డ మెదడు, నాడీ వ్యవస్థ చురుగ్గా పనిచేయడానికి తోడ్పడతాయి. కడుపునొప్పి, విరేచనాలు వంటి సమస్యలు రాకుండా సులభంగా జీర్ణమవుతాయి అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి పద్మ, స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఆయా సుజాత పిల్లల అమ్మలు పాల్గొన్నారు.



## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**హుజూర్‌నగర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
8వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ వి. నిర్మల మాట్లాడుతూ తల్లిపాలు శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని తెలిపారు. అంగన్వాడీ టీచర్ శాంత తల్లులు ఆరోగ్యం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి



**చౌటుప్పల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
బెంగళూరులో ఆగస్టు 7న నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ఆలే చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సిలువేరు శ్రీనివాస్, బీసీ యువజన సంఘం నాయకులు ఉష్కాగుల నాగరాజు, క్లాత్ షోరూం అధ్యక్షులు కర్నాటి శ్యాంసుందర్, ప్రవీణ్, నవీన్, ప్రదీప్, ఆకాష్, అరవింద్, సుధీర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణయ్యకు ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు



**వనపర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
ఆర్టీసీలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, బాధ్యతాయుతమైన పనితీరుతో అందరి అభిమానాన్ని పొందిన కృష్ణయ్య పదవీ విరమణ సందర్భంగా డిపో కార్యదర్శి సి. నాగేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, సేవాభావం, సహోద్యోగుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతతతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## 66వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు సన్నాహక సమావేశం



**హసన్‌పర్తి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహక సమావేశం డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.



## ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్య అందించాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
సోన్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ఇంగ్లీష్, తెలుగు కథలు చదివించి ప్రశ్నలు అడిగి ప్రతిభ కనబర్చిన వారికి పెన్నులు బహూకరించారు. పుస్తకాలు చదివించడం ద్వారా పిల్లల్లో భాషా నైపుణ్యం, నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం పోషకాహార భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సంతోష్, ఎంపీవో ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు

## వ్యసన రహిత సమాజంతోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం

### కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు. మద్యం, పొగాకు, మత్తు పదార్థాలతో పాటు డిజిటల్ వ్యసనాలకు కూడా యువత దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన యువతతోనే తెలంగాణ రైజింగ్, వికసిత్ భారత్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నశా ముక్త్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీఈవో మాధవి, డిఐఈఓ గణేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రామాయ్య, బ్రహ్మకుమారి నిర్వాహకులు రేవతి, దిల్ రెడ్డి, లెక్రాజ్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట (తెలంగాణ వాణి)**
మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందిన ఐదో రోజు సందర్భంగా 9వ వార్డ్ బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన మరణం నర్సంపేట నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమితి సభ్యులు రాయిడి రవీందర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ రాయుడి కీర్తి దుశాంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు నాడెం స్వరూప నాగేశ్వర్. దండు రాజు, కమలాకరాచారి, తోట రమేష్, గౌడిశాల అనిల్ పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా





**చౌటుప్పల్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్, నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మల్లారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి మల్లేశం, గిరి, శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# 'ది ప్యారడైజ్'తో నాని కొత్త రికార్డు.. ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కెరీర్ బెస్ట్!



నేచురల్ స్టార్ నాని మార్కెట్ రోజురోజుకూ విస్తరిస్తుండగా, ఆయన నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. థియేట్రికల్ హక్కుల వ్యాపారంలో ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదు చేసిన చిత్రంగా నిలిచే దిశగా దూసుకెళ్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్ రూ.82 కోట్ల నుంచి రూ.84 కోట్ల వరకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో నాని మార్కెట్ స్థాయి మరో మెట్టుకు చేరిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వీశీజఱవం సినిమా నైజాం థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుమారు రూ.37 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంలో రికవరీ క్లాజ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ డీల్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ, నిర్మాత సుధాకర్ చెరుకూరి భాగస్వాములుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. నైజాం ప్రాంతంలోనే ఈ స్థాయి బిజినెస్ జరగడం నాని కెరీర్‌లో అరుదైన మైలురాయిగా భావిస్తున్నారు. కోస్తాంధ్ర హక్కుల కోసం కూడా డిస్ట్రిబ్యూటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. అక్కడ కూడా సుమారు రూ.35 కోట్ల స్థాయిలో బిజినెస్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు రాయలసీమ (సీడెడ్) హక్కుల విషయంలో నిర్మాతలు రూ.12 కోట్ల నాన్-రిఫండబుల్ అడ్వాన్స్ కోరుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపుతున్నప్పటికీ, తుది ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో నాని నటించిన 'హిట్ 3' సినిమా సుమారు రూ.40 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌తో ఆయన కెరీర్‌లో అత్యధిక రికార్డు సృష్టించింది. ఇప్పుడు 'ది ప్యారడైజ్' ఆ సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త బెంచ్‌మార్క్‌ను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. 'దసరా', 'సరిపోదా శనివారం' వంటి వరుస విజయాలతో నాని పాన్ ఇండియా మార్కెట్ మరింత బలపడిందని ఈ బిజినెస్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'ది ప్యారడైజ్' ను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదలకు ఒక రోజు ముందు అంటే సెప్టెంబర్ 23న ఇండియా, ఓవర్సీస్ మార్కెట్లలో ప్రత్యేక ప్రీమియర్ షోలను కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.



# వీళ్లకు వయసు పెరుగుతోందా? తగ్గుతోందా?

డైట్, గ్లామర్ మెంటైన్ చేయాలంటే సామాన్యులకు కష్టం గానీ సెలబ్రిటీలకు చాలా సింపుల్. ఎందుకంటే కొందరు 50-60 ఏళ్లొచ్చినా సరే యంగ్‌గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంటారు. ఇప్పుడు సెలబ్రిటీ జంట సూర్య-జ్యోతిక కూడా అలానే షాకిచ్చారు. వీళ్లు కలిసి దిగిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత 30 ఏళ్లుగా నటుడిగా చేస్తున్న సూర్య.. 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వచ్చే వారం ఈ మూవీ థియేటర్లలోకి రానుంది. దీని ప్రమోషన్లలో ఓ పక్క బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు భార్యతో కలిసి ఓ మ్యాగజైన్ కోసం ఫొటోషూట్‌లో పాల్గొన్నాడు. బ్లాక్ అండ్ వైట్, కలర్ గ్రేడింగ్‌తో ఉన్న ఈ ఫొటోల్లో డిజైనర్ దుస్తుల్లో వీళ్లిద్దరూ కనువిందు చేశారు. ఇవి చూసిన చాలామంది వీళ్లకు వయసు తగ్గుతోందా? అని మాట్లాడుకుంటున్నారు. సూర్య సినిమాలతో బిజీగా ఉండగా జ్యోతిక కూడా సెకండ్ ఇన్నింగ్స్‌లో హిందీలో మూవీస్ చేస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈమె 'సిస్టమ్' అనే వెబ్ సిరీస్ చేసింది. తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్న దీనితో సక్సెస్ అందుకుంది.

# 'అగధ' ట్రైలర్ విడుదల.. మంత్ర తంత్రాల రహస్యాలతో ఉత్కంఠ రేపుతున్న ఎంఎస్ రాజు!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ 'అగధ' ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. "మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది... దాని గురించి నాకు తెలియాలి" అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీనటులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'అగధ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాల్సి ఉంది.

# నాని సమర్పణలో నితిన్ కొత్త చిత్రం 'అలియాస్ రుక్మిణీ' టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి రేపిన మేకర్స్!



హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'అలియాస్ రుక్మిణీ ' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'గరం గోపాల్', 'ఆమెకు ఆమెంటే ఇష్టం', 'వత్రం వెంకన్న' వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా 'రుక్మిణి' అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది.ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ "ఆమె నా భార్య" అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'అలియాస్ రుక్మిణి' అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు ఒక ప్రత్యేకమైన కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో మేకర్స్ చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది.నాని సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో నాని నిర్మాణంలో వచ్చిన పలు చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణ కూడా పొందాయి. దీంతో 'అలియాస్ రుక్మిణి' కూడా కంటెంట్ ఆధారిత చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే హీరోయిన్, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం ప్రకటించనుంది. టైటిల్ గ్లింప్స్‌తోనే ఆసక్తిని పెంచిన 'అలియాస్ రుక్మిణి' ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com